# Andhra Jyothi

## నోటిఫికేషన్లు జారీచేయండి: నిరుద్యోగ సంఘాలు

హైదరాబాద్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1,2,3,4 సర్వీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని నిరుద్యోగ సంఘాల నేతలు సీఎం చంద్రబాబును కోరారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో వీరు లేక్‌వ్యూ అతిథిగృహంలో చంద్రబాబును సోమవారం కలుసుకున్నారు. గ్రూప్-1,2,3,4 సర్వీస్ ఉద్యోగాలకు పోటీ పరీక్షలను పాత పద్ధతిలోనే నిర్వహించాలని అభ్యర్థించారు. వివిధ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న 8వేల ఇంజినీర్స్ పోస్టులు భర్తీచేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. కాగా, ఇప్పటికే 10వేల ఉద్యోగాలు భర్తీచేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చంద్రబాబు తెలిపారని ఆర్.కృష్ణయ్య ఒక ప్రకటనలో చెప్పారు.